కథ

మా ఉద్యమం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఇప్పుడా మా ఉద్యమం ప్రారంభించి మా శిబిరం నెలకొల్పి రెండు పుష్కరాలయింది. అంతకు పూర్వం ఏదో సారస్వతసేవ చేస్తూనుండేవాళ్ళం గాని నిజమైన "ఉద్యమంలేదు. మాకు జీవం యిచ్చింది వేదాంతిగారు.

వేదాంతి యుగపురుషుడు. కేవలమూ సరస్వతీ అవతారం. ఆయన జీవిత చరిత్ర అద్భుతంగా ఉంది. తాను పెనక శృంగారప్రబంధాలూ, అపరాధపరిశోధక నవలలూ చిరిచిగా చదివి సరస్వతి కెంత అపచారం చేసింది ఆయన అందులో దాచిపెకం లేకుండా చెప్పుకున్నాడు. ఆయన జీవిత చివరలిక్కడ ఇవ్వటానికి అవకాశంలేదు.

కాని ఈ మహనీయుణ్ణి గురించి తెలుసుకోవటం చెబుతాను. దేశంలో ఉన్న రచయితల అర్థికపరిస్థితి చూసి ఈయన నర్వస్వంగనరిత్యాగిఅయి ఎప్పటికైనా దేశంలో భోజరాజ్యం స్థాపించాలని బద్ధకంకట్టుకొనాడు. సంపంలో అన్యాయం ప్రబలి పెట్టుబడిదార్లు మొదలైనవాళ్లు రచయితలకు పారితోషికాలంటూ పెట్టబట్టే సరస్వతి అదుపతనమయిం దని ఆయన విశ్వాసం. సారస్వతసేవ మానవాదర్శంగా పాటించేమహనీయుడు వినయసంయుతమైన జీవితమూ, బ్రహ్మచర్యమూ, సాత్వికాహారమూ, తాళపత్ర గ్రంథరచనమూ మొదలైనవి రచయితను తీర్చిదిద్దుతాయి. మనంపంలో ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపయినా గంటంపట్టుకుని తాటాకులమీదరాయాలి.

భోజరాజ్యం ఎప్పటికైనా రావాలంటే రచయితలు విప్లవాత్మంగా రాయటం నేర్చుకోవాలి. ఏవిధమయిన త్రతిఫలమూ కోరరాదు. ఈ ఉద్యమానికి రచయితలు బలిఅయిపోవాలి. ఇవ్వాళ మనం అత్మత్యాగం చూపనట్లయితే రేపు మనకతర అనలెవరిస్తారు?

దురదృష్టవశాత్తూ మా శిబిరంలోకి అసమానాన్నదులంతా చేరారు. కొందరు దాబుగా పత్రికలకు వ్యాసాలుపంపి డబ్బు చేసుకుంటున్నట్టు తెలిసింది. మరి కొందరు బహిరంగంగానే చేసుకునే వారు. అయితే వీరు త్రయ్యతులు గనక వారు ఉద్యమంలోకి రావటమే చాలా మనమైన విషయంగా ఎంచబడింది.

మా వేదాంతిగారిని కొందరు విమర్శించసాగారు. ఆయనకు అనేకమంది పత్రికాధిపతులతో దగ్గిర సంబంధము ఉండని తన్నుపట్టారు. రేపు రాతోయే భోజరాజ్యంలో యీ పత్రికాధిపతులే రచయితల హక్కులను గాడ్రియమలవు కారనేది మూడుల గ్రహంకలేదు.

యీ ఉద్యమములో పారస్వతము ముందుకు వెళ్ళలేదని అనేకమంది అకేసిలారు. ఇది కేవలమూ పొరబాటు. మేమ పొరస్వతంగురించి ప్రజలెంతో బోధచేశాం. ఇవాళ త్రజాసామాన్యంలోకి సారస్వతమూ, సాహిత్యమూ, కళా, రచయితా, వతిత అనే మాటలు చెల్లినాయంటే అది మా ఉద్యమ ఫలితమే. మేమ త్రాసిన తాళపత్ర గ్రంథాలు పెద్దుఖరీదైనా ప్రజలు త్యాగంచేసి కొన్నారు. అంతకంటె ఉద్యమం ఫలించినదనటానికింకేం కావాలి?

మాలో వామపక్షంలేదనీ. ఈవామపక్షాన్ని మేమే పెంచగనిన్నామనటానికి నాకెంతో సిగ్గుగాఉంది. అప్పుయంత్రాలుంటేనేగాని విరిచిగా సాహిత్యము ప్రభారంకాదని, ఇన్నాళ్ళు ఉద్యమము సాగుతున్నా ప్రజలకి సాహిత్యం అందడములేదనీ వాళ్లువాదించారు.విస్పార్థంగా సాహిత్యం సృష్టించటం ఉద్యమానికి బలంకాదని అన్నారు. ఇంకటితో ఆగినా నరిపోను. పిల్లమరోపెత్తు ఎత్తారు. రచయితల హక్కులు పెంపుచేసుకోవటానికి రచయితల్నందరినీ ఈ శిబిరంలోకి తెచ్చినమైన అరిపించాలన్నారు.

ఇది నంస్కారహీనమైన సిద్ధాంతం, పత్రికాధిపతులమీద ఒత్తిడితెచ్చే క్రూరమైన విధానంద్వారా నంపాదించేహక్కులు సాహితికి ఉపకరించవు. పత్రికాధిపతుల హృదయాలు పరివర్తనం పొందాలి.

కాని ఈ వామపక్షంతాలూకు త్రభావం త్రబలమయింది. రానురాను శిబిరంలో ఆరాచకం త్రబలింది. దీనికంతకీ మూలకారణులైన వామపక్షాన్ని ఏ విధంగానైన నిర్మూలించటానికి తీర్మానించాం. వాళ్ళని శిబిరంలోనుంచి వెళ్ళగొట్టాం. వాళ్లు బయటికివెళ్ళి రచయితల్లో పడి అబ్బిరకాల బాతగాళ్ళని కూడగట్టి ఉద్యమం సాగించి మమ్మల్ని విమర్శించ సాగారు. మాకు గత్యంతరం లేకపోయింది. త్రజలని వాళ్ళమీదికి ఉసికొల్పాం. తలకాయలు పగిలినై, హత్యలుకూడా జరిగినై. మమ్మల్ని వ్యధా తప్పటంలేదు. ఎందుచేతనంటే నమ్మినే క్రూరవిధానంలో విశ్వాసం త్రకటించింది వాళ్ళే. అందుచేత వాళ్ళ యెడల సాధువిధానాలెట్లా వర్తింపజేగనకా? సాధువిధానాలు పత్రికాధిపతుల పట్ల త్రకటించవచ్చుగాక!

అయితే చిక్కెక్కడ వచ్చిందంటే ఈ వామపక్షాన్ని వేటాడటంలో మేము అనేక రకాలవాళ్ళ సహకారం పుచ్చుకోవలిసొచ్చిందిమరి. అపరాధపరిశోధకనవల్లూ, శృంగార ప్రబంధాలూ చదివే వాళ్ళనీ, డబ్బుకు రాసేవాళ్ళనీ, తాళపత్రాల మోహమూ, గంటాల రూపమూ చూడని వాళ్ళనీకూడా ఉపయోగపరుచుకుని వామపక్షాన్ని వేటాడాం. ఒక వంక ప్రజలు మమ్మల్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరోవంక మా వేదాంతి మా పద్ధతులమోదించటంలేదు. మాలో విచ్ఛిత్తులిగే మనవలు కనిపించాయి. ఈసమయంలో మా మార్గదర్శి అయిన వేదాంతి మాకు మహోపకారం చేశారు. వామపక్షాన్ని క్రూరపద్ధతుల మీద వేటాడటం గురించి చోట్లు తీసుకునేటప్పుడు ఆయన చక్కటివిజ్ఞప్తి చేశారు. తాను ఈ పద్ధతుల నామోదించకపోయినా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించమని సలహాఇచ్చారు. తన అనుచరులను తటస్థంగా ఉండమన్నారు. ఈతీర్మానాన్ని వడగొట్టటానికి ఎవరైనా ప్రయత్నిస్తే తటస్థంగా ఉండే తన అనుచరులచేత తీర్మానానికి అనుకూలంగా వోటుచేయిస్తానని బెదిరించారు.

ఈవిధంగా వామపక్షం వాళ్ళని వెళ్ళగొట్టుకు శిబిరం త్రతిష్ఠ కాపాడుకోగలిగాం. కాని మాకష్టాలు పూర్తి కాలేదు. త్రజల్లో కలగుతూఉన్న అభిప్రాయ మార్పులవల్ల మేము రచయితల్ని కూడగట్టి వారిచేత నమ్మెలు చేయించటానికి, స్వార్థరాహిత్య సిద్ధాంతాన్ని విస్తరించి రచయితలు డబ్బుచేసుకోవటానికి, తాళపత్రలేఖనం ఇచ్చికం చెయ్యటానికీ వొప్పుకోవలసివచ్చింది. ఈ మూడు సూత్రాలమీదా వామపక్షం వాళ్ళు రచయితాసామాన్యంలో పలుకుబడి నంపాదిస్తున్నారు. వామపక్షం వాళ్ళని పూర్తిగా నర్వనాశనం చెయ్యలంటే వాళ్ళ వినాదాలన్నీ తెచ్చిపెట్టుకోక తప్పేట్టు కనిపించదు.

ఇదివరకట్ల మా కాన్‌స్టిట్యూషనులో మార్పుచెయ్యటానికి ఒక్క వేదాంతిగారి ఆమోదమే లేకుండా ఉండేది. ఆయన మా కెతమై పోతున్నదనుకుదిగిలు మమ్మల్ని త్రజాపీకాన్నిబాధించేదిఇప్పుడాయం తీరిపోయింది. ఇటీవల మా వేదాంతిగారు చేసిన త్రకటన త్రకారం మా శిబిరం ఈ మార్పులు చేసుకోవచ్చు. ఇట్లామార్పులం మా వేదాంతిగారికేమీ ఇష్టంలేదు గనక ఆయన మా కనుమతి ఇచ్చారు.

కనుక మేమిప్పుడు కోరేదేమంటే త్రజలంతా మాలో కలిగిన మార్పులు గుర్తించాలి, మీకిష్టమైన వినాదాలన్నీ మేమే చదువుతాం. రచయితలు యూనియనులుగా చేరవచ్చు. నమ్మెలు చెయ్యవచ్చు. పత్రికాధిపతులంతా మనవనకం ఉండటమేగాక, వారి త్రలాభిధులే యూనియనులు నడుపుతారు గనక మనం ఐయించితిరుగుతాం. విద్రోహకులైన వామపక్షం నశించుగాక.

ఇది నర్వవిధాలా డెమోక్రసీతోకూడిన నంఘ, పాసిస్టు రచయితలనుమంకూడా మనలో చేరిపోతున్నది. బూర్జువా సాహిత్యనమితివారు కూడా చేరివచ్చే. ఈవిషయాలన్నీ గమనించి త్రజలూ, రచయితాసామాన్యమూ మా ఉద్యమాన్ని బలపరుస్తారని ఆశిస్తున్నాం.

అచ్చులోఉన్న వేదాంతి స్వీయచరిత్ర అందరికీ అందుబాటులో ఉండేట్టు పని హేనురూపాయలు మాత్రమే పెట్టబడయింది. మారేసిరూపాయలకు తాళపత్ర త్రతులుకూడా దొరుకుతాయి. దీని మీద లాభమంటూ వస్తే దాన్ని తాళపత్ర నంపాదికివ్వబడుతుంది.

ఏం కావాలి?

శ్రీ అయ్యపు వెంకటకృష్ణయ్య

కుల, మత, వర్గమ్ముల పైదుర్యపు
బలమున పెరిగే బానిసత్వం
తలకెక్కించిన దగారిమూకల
పరప్రభుత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

గ్రామికవర్గపు శ్రమ ఫలితాన్ని
గుత్తకుదీసి, కొంపలు దోచి,
కుప్పలుతేసి, కొట్లకుతోసి,
ఆకలిమంటల మలమలమాడే
అమాయకప్రజ గొంతునుకోసే,
విద్రాతిణ్యపు పూంజీస్వారీ,
జమీందారీ, పెత్తందారీ
విరంకుశత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

తిండిదొంగలను దండిగమేప
లంచగొండుల బరాబరినించి
సోమరిపోతుల స్వామికమ్ముగా
రౌడీమూకల రాచరికంలగు
అరాజకత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

తనే శక్తుడని, తనే శక్తుడని
తవదే హక్కని, తనకె దక్కునని
తక్కినవెల్ల వృథా ప్రయత్నమని
తనకెదురాడుపె తప్పనిచెప్పే
స్వార్థపరత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

ఒరునిదోచుకొని బలపడుతత్వం
పరుని పేడికొని త్రతికేతత్వం
శిశ్నోదరులుగా జీయాలంటే
గ్రామికతత్వం కావాలి
ప్రజా ప్రభుత్వం రావాలి—

ప్రతివ్యక్తికి, ప్రతిజాతికిని,
ప్రతిదేశమునకు స్వతంత్రబిచ్చే
ప్రజాస్వామికము కేంద్రీకృతమై
గ్రామికతత్వం కావాలి
ప్రజా ప్రభుత్వం రావాలి—

గ్రంథావలోకనం

అల్లరిసూర్యం

బాలనమ నాటిక. రచయితలు అప్పుంట్టి కోపేశ్వరరావు, గంటాం అనంత అమ్మణ్ణాచార్యులు. 32 పేజీలు. వెల వాలుగణాలు. త్రజాశక్తి త్రచురణాలయం, బెజవాడ.

ఈ చిన్న నాటకంలో రచయితలు బాలనమ ఆశయాలను చిత్రించడానికి త్రయత్నించారు. అల్లరి సూరి బడికి వెళ్ళడు. తోడిబాలురతో కట్టాలు పెట్టుకుంటాడు. తలిదండ్రులకు విసుగు కలిగించడం, బారంగా తోస్తాడు.

తండ్రి రంగనాథాచారి బాలనమం పేరు గిట్టదు. కాని పిల్లాడి బాధ పడబడ్డ కోడానికి బాలనమ ఆర్గనైజరు రమురామకు అప్పగించుకాడు. బాలనమ పద్యాలతో ఆటపాటలు, చదువు 'అల్లరి సూర్యాన్ని' క్రమంగా మార్చుతాయి. ఆదర్శబాలురై త్రజాసేవకుడుగా తరిఫీదు పొందుతాడు, ఇదే నాటికలో వివరితివృత్తం.

ఈనాటికమ యిదివరకు గుంటూరు జిల్లాలో బాలనమ బాలురు అనేకచోట్ల త్రదర్శించారు. పెద్దల అభిమానాన్ని పొందారు. శ్రీ కోమారి అప్పయ్యగారిచే యీ నాటిక నవరించబడి. 'త్రజాశక్తి' త్రచురణాలయంచే త్రకటించబడింది. ఆంధ్ర బాలబాలికలకు యీనాటిక యితోడికంగా వినియోగపడుతుంది.—చంద్రం

యోగాసనములు

రచయిత:
శ్రీ శివానంద
అనువాదం:
దిగవల్లి శేషగిరిరావు

శాస్త్రీయపరిశోధనల తర్వాత యోగాసనములు చక్కటి వ్యాయామ పద్ధతిని రుజువు చెయ్యబడింది. కాని యీ పుస్తకంలో ఆసనాలు ఆధ్యాత్మిక ప్రయోజనాల కొరకని ఉద్దేశించ బడ్డాయి. అయినప్పటికీ యిందలో వున్న వేదాంతం, ఆసనసరమ. ఆచరణ సౌర్యముకావి. భాగములు మివపాయిస్తే మిగతా ఆసనాలు సుకృపైన భాషలో బొమ్మలతో సహా వివరించబడ్డాయి. — త్రసాద్.

స్వీకారం

గ్రామస్వరాజ్యం
(ఇంగ్లీషులో)
రచయిత:
మామిళ్లకొండ సత్యనారాయణ శాస్త్రిగారు.
వచ్చినచోట:
కళాపీఠం.
ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్ బిల్డింగ్స్,
బెజవాడ.

ఆకలిపిలుపు

మునీంద్ర

ఆకలితో అతతమయిన అనదల్లారా!
మీ పట్టి గోరీల్లో మూల్గుల మానండి !!
లేండి! లేండి! మీ వికల సుప్తమండి,
రాండి! రాండి !! ఆకలి గేయాల్ పాడుతూ

విరంకుశుల నెత్తుటిలో తీర్థమాడి
తళతళెక్కిన నా బావుటా క్రిందకు రాండి!
రెడార్మీ రదికత్రేజిపై పణమెత్తి ఆడిన
నా కెంబాటుకు మూగండి! లేండి !! రాండి !!!

ఈ జడాన్ని యీ క్షణమే మగించుదాం!
ఈ కాటుక రేయిని ఒక్క త్రుటలో అంతమొందించుదాం!
ఈ రేయికి రేడు లేడు!
ఈ రేయిక రేపు రాదు !!

ఈ నిరీది అనంతయావ న్నురికట్టేందుకు కాదా మన
జాగ్రదవస్థ: చెప్పండి పోదరులారా !!
మన కాగడాల్..... మన రుధిరపు మానెలతో
భగభగా..... భగభగా వెలుగుతున్నాయ్!

మన కాగడాలెత్తి యీ చీకటి చిసిలి కుటిల
కుంతలాలను కాల్చి కాల్చి బూదిచేద్దాం !!
మనం వీర సైనికులం! శుత్రశ్యోల్పు చికనమలో
మంగళగీతాలు విని ముందుకు విజృంభిద్దాం!

రాండి! రాండి! నా పోదరులారా!
లేండి! లేండి! నా పోదరులారా !!

ఆంధ్ర యుగపురుషుడు

వీరేశలింగం వర్ధంతి సభలు

గుంటూరు, మే 28

గుంటూరు ప్రార్థనా సమాజ మందిరంలో ప్రార్థనా సమాజం, అభ్యుదయ రచయితల సంఘముల సంయుక్తయాజమాన్యాన శ్రీ పాలపర్తి నరసింహం పంతులుగారి అధ్యక్షతన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి జయప్రదంగా జరిగింది.

"ఆంధ్రదేశ చరిత్రలో యీరాజు వర్ధంతినము, శ్రీ వీరేశలింగం పంతులుగారు, రమువతి వెంకటరత్నంనాయుడుగారు వర్తమానాంధ్ర విర్మాతలు. నేటి మహాపురుషులందరూ ఆ నాడు వారి శిష్యులే"నని అధ్యక్షులు శ్రీ పాలపర్తి నరసింహంగారు ఉపన్యసించారు.

శ్రీ మిన్నికంటి గురునాథ శర్మగారు శ్రీ పంతులుగారి త్రతిభను కొనియాడుతూ "శ్రీ పంతులుగారు దిగ్గంతుల వంటి పండితులతో వాదోపవాదాల్లో అఖండవిజయం పొందారు. ఎందరు మిత్రులు శత్రులయినప్పటికీ వెనుకంజ వేయకుండా తమ ఉద్యమాన్ని కొనసాగించారని చెప్పారు.

తర్వాత, శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు గంభీరోపన్యాసం చేస్తూ ఇలాచెప్పారు:

"త్రతిమనిషికీ విజ్ఞానంఅందజేయడం ఆయన లక్ష్యం. అందుకోసమే ఆయన ప్రౌఢవచనాన్ని వదలి, అందరికీ అందుబాటులోవుండే సులభశైలిలో వచన రచన ప్రారంభించారు. సంధులు విడగొట్టారు. ఇదిచూసి, పండితులు 'సరస్వతీ విలాపాలు' మొదలుపెట్టారు. కాని, శ్రీ పంతులుగారి కృషివరిశంగానే నేడు వ్యావహారికోద్యమం వచ్చింది.

"ఇంతేకాదు. భౌతిక విజ్ఞానాన్ని గూర్చి ఆరోజుల్లో తెలుగులో అసలు పుస్తకాలేలేవు. భౌతిక శాస్త్రవిజ్ఞానాన్ని ప్రజలకు పంచిపెట్టాలని పంతులుగారి సంకల్పం. వివిధ భౌతికశాస్త్రాలను తెలుగులో వెలయించారు, సంస్కృత నాటకాలు, ఆంగ్లనాటకాలు తెలిగించారు. తెలుగులో బ్లాంక్‌వర్స్ వ్రాశారు. ఆయన పురోగామి; యుగప్రవర్తకుడు; దేశాన్నంతటినీ మేల్కొల్పిన పైతశికుడు.

విద్యవమూ పరివర్తనమూ తేగలవాడే మనుష్యుడు; ఈ సందర్భంలో శ్రీవీరేశలింగంపంతులుగారిని సంస్మరించుకొని మనమందరం మనుష్యుల మవుదాం!" అని శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ గోగులపాటి వెంకయ్యగారు పంతులుగారి దృతిదృష్టిమతి దార్ఢ్యాలను పేర్కొని, వారి అమోఘ సేవారిరతిని త్రశంసించారు.

షేక్ ఫరీద్‌కవిగారు తాము త్రాసిన అందకావ్యాలను వినిపించిన పిదప, శ్రీ

పేముపల్లి శ్రీకృష్ణగారు ఉపన్యసిస్తూ, శ్రీ పంతులుగారి నమకాలికులైన పెద్దలు ఆంధ్ర వైద్యవిశోద్యమ చరిత్రను వెలువరించి, ఆంధ్రజాతికి అభ్యుదయపథాలు చూపాలన్నారు.

తర్వాత, పట్టణ అభ్యుదయ రచయితల సంఘకార్యదర్శి శ్రీ పోలూరి అంజనేయ త్రసాద్, ఎం. ఏ. గారు వీరేశలింగం పంతులుగారిని గూర్చి, మనోహరంగా పద్యాలు పాడారు.

పెదపూడి

పెదపూడి, మే 28

పెదపూడి ఆంధ్ర పాఠశాలశాల ఆవరణలో నిన్నరాత్రి 9 గంటలకు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి సభ జరిగింది.

ఈరేగింపు జరిగిన తరువాత వర్ధంతి సభకు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వానిరెడ్డి భాస్కరరావుగారు "పంతులుగారు ఆంధ్రజాతికి చేసిన అద్వితీయ సేవ"నుగూర్చి త్రసంగిస్తూ ఉపన్యసించారు. తర్వాత శ్రీ సుంకర సత్యనారాయణ, ముక్కామల పురుషోత్తం, కొల్లి భాస్కరరావు, శ్రీమతి వట్టికొండ విశాలాక్షిగార్లు పంతులుగారి సంస్కరణోద్యమాన్ని గూర్చి, భాషాసేవనుగూర్చి ఉపన్యసించారు.

సాహిత్య పాఠశాలాధ్యాపకులు శ్రీ ఆయల సోమయాజుల నరసింహశర్మగారు "విద్యార్థులకు భాషా వాసకాలనుంచీ, పండితుల కుపయోగించే పుస్తకాల వరకూ త్రాసి, పంతులుగారు భాషాసేవ చేసా"రని చెప్పారు.

తర్వాత అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు శ్రీ వీరేశలింగం పంతులుగారి కృషిని త్రశంసిస్తూ, త్రస్తుత సమాజం పలితంగా గొప్ప మార్పులు వచ్చాయనీ, దేశంలోని అభ్యుదయోద్యమాలను శ్రీ పంతులుగారే నాయకత్వం వహించి పరిపూరనీ, అందుచేతనే దేశం ముందడుగు వేసిందనీ అన్నారు.

సభానంతరం కృష్ణా జిల్లా త్రజానాట్యమండలివారు వీరేశలింగం జీవిత చరిత్ర బుర్రకథ చెప్పారు. సభకు 1500 మంది హాజరయినారు.

లింగవరం, మే 28

లింగవరం గ్రామంలో నిన్న శ్రీ వై. వి. కృష్ణారావుగారి అధ్యక్షతక్రింద "వీరేశలింగం వర్ధంతి" సభ జరిగింది. శ్రీ జి. జగన్నాథరెడ్డి, పోతరాజుగార్లు వీరేశలింగంగారి జీవిత చరితనుగూర్చి ఉపన్యసించారు. వీరేశలింగం గారు ప్రారంభించిన సాంఘిక సంస్కరణోద్యమాలను వారాటికి ముందుకు తీసుకుపోతున్న యువజన, విద్యార్థి, మహిళా సంఘాలు బలపరచవలసిందిగా త్రజలనుకోరారు.